

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 15 | జూన్ | 2023 | పేజీలు : 5


# ఎస్ఆర్ విద్యార్థికి నీట్ లో అలిండియా 257వ ర్యాంకు



**నల్గొండ, జూన్ 14( మనం న్యూస్) :** నీట్, ఎంసెట్ ఫలితాల్లోనూ అలిండియా స్థాయిలో ఎస్ఆర్ ప్రభంజనం కొనసాగుతోందని, బుధవారం విడుదలైన నీట్ ఫలితాలలో ఎస్ఆర్ కి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి ర్యాంకు సాధించి సత్తా చాటారు. సోమవారం విడుదలైన నీట్ ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ క్యాంపస్ కు చెందిన వివేక్ రాయ్ అలిండియా స్థాయిలో 257వ ర్యాంకు సాధించాడని, ఏపీ ఎంసెట్ లో ఎస్ఆర్ విద్యార్థి వివేక్ రాయ్కు 134వ ర్యాంకు వచ్చింది. పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, ఏఓ సరితా రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు.

# కార్పొరేట్ దవాఖానాలకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రులు

- పల్లె దవఖానాలతో ప్రజలకు మరింత చేరువలో వైద్యం
- మెడికల్ కళాశాల ఏర్పాటు సంచలనాత్మక నిర్ణయం
- తెలంగాణలో కొత్త పుంతలు తొక్కుతున్న ఆరోగ్య రంగం
- ఆరోగ్య మహిళా పథకంలో 57 రకాల పరీక్షలు
- కొవిడ్ సమయంలో వైద్య రంగం సేవలు మరువలేనివి
- దశాబ్ది ఉత్సవాల వేడుకలో మాట్లాడుతున్న మంత్రి





**సూర్యాపేట జూన్ 14 మనం ప్రతినిధిః**

కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ దవఖానాలు ప్రజలకు ఎంతో మెరుగైన వైద్య సేవలను తెలంగాణలో అందిస్తున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్య శాఖ ఆద్వర్యంలో వైద్య ఆరోగ్య సంబురాలలో మంత్రి హాజరై మాట్లాడుతూ..... ప్రజ ల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రికేసిఆర్ విప్లవాత్మకమైన ఆలోచనలు ఎంతో మేలు చేస్తున్నాయని, యూరప్, అమెరికా వంటి అగ్రరాజ్యాలను మరిపించే స్థాయికి తెలంగాణ రాష్ట్రంలోని వైద్య రంగం చేరుకుందని, జిల్లాల పునర్వవిభజనతో ఏర్పడ్డ ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రసూతిలకై సర్కార్ దవఖానాలకు ప్రజలు పరుగులు పెడుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ పెషెంట్ల రద్ది పెరిగిందని, డయాగ్నస్టిక్ హబ్‌గా తెలంగాణ ప్రస్తుతం ఉందని, కేసిఆర్‌కిట్, న్యూట్రిషన్ కిట్లు, అదేవిధంగా కంటి చూపునిస్తున్న కంటివెలుగు తెలంగాణలో అందరికి మేలు తలపెడుతుందన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో వైద్య రంగం చేసిన సేవలు వేల కట్టలేనివని, కొనియాడారు. కేసిఆర్ కిట్ అమలులో ఆశ వర్కర్ల పాత్ర అమోఘమని, రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రభుత్వం అన్ని సదుపాయాలు సర్కార్ దవాఖానాలలో కల్పిస్తుందన్నారు. సాధరణ ప్రసవానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అంగన్‌వాడి కేంద్రం ద్వారా గర్భిణీలకు పోషక విలువలతో కూడిన ప్రోటిన్ ఆహారాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ఇతర రాష్ట్రాల ప్రజలుకూడా సూర్యాపేట జిల్లా కేంద్రానికి వచ్చి మెరుగైన వైద్య సేవలను అందుకున్నారన్నారు. కొవిడ్ కాలంలో పేట కేంద్రంలోని వైద్య అధికారులు, సిబ్బంది సేవలు ఎంత చెప్పిన తక్కువేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, డిఎంహెచ్‌వో కోటా చలం, డాక్టర్‌లు మురళీధర్‌రెడ్డి, శారధదేవి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఎంపిపిలు, జడ్పీటిసిలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎమ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

**రోగులకు పండ్లు పంపిణి చేసిన కలెక్టర్**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ రోగులకు పండ్లు, బ్రెడ్‌లను బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రైవేటు దీటుగా ప్రభుత్వ ఆసుత్రులలో అన్ని సదుపాయాలతోకూడిన వైద్య సేవలను అందిస్తున్నామని, ప్రజలు బస్తీ, పల్లె దవాఖానాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు శారదదేవి, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కోదాడ పట్టణానికి వన్నె తెస్తున్న విష్ణురామ్ సినిమాస్



**కోదాడ,జూన్ 14 మనం న్యూస్:**


ఇప్పటివరకు పెద్ద పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన అన్ని హంగులు కలిగిన మల్టీప్లెక్స్ సినిమా మన కోదాడ పట్టణానికి కూడా వచ్చింది. ఎంతో విశాలమైన ఎయిర్ కండిషన్ ఆడిటోరియం, డాల్బీ సౌండ్ సిస్టం మరియు టూ కే ప్రొజెక్టర్ వంటి అత్యున్నత సాంకేతిక విలువలతో ప్రపంచ స్థాయి అనుభూతిని మనకందించేందుకు కోదాడ పట్టణంలోని నాగుబండి రామమూర్తి నగర్ నందు విష్ణురామ్ సినిమాస్ ఆదిపురుష్ చిత్రముతో రేపటినుండి ప్రారంభం కానున్నది. హెూమ్ థియేటర్లు, ఓటిటి టీవీల వంటి మాధ్యమాల ద్వారా పొందని అనిర్వచనమైన గొప్ప సినిమా వీక్షించే అనుభవాన్ని ఈ థియేటర్ల లో ప్రేక్షకులకు అందించబోతున్నామని విష్ణురామ్ సినిమాస్ అధినేత నాగుబండి రంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు.ఎక్కడో నగరాల్లో మాత్రమే. కనిపించే మల్టీ ప్లెక్స్ థియేటర్ మనకు చేరువగా కోదాడ నందు రావడం చూసి ప్రజలందరూ ఎంతో హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోవాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**భువనగిరి, జూన్ 14 (మనం న్యూస్):**

త్వరలో రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యక్రమాలను పూర్తిచేసే అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం నాడు ఆయన డిజిపి అంజని కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారులతో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండో విడత ఓటరూ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక తయారు చేయాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో సర్వీస్ ఓటర్లు, తొలగించిన ఓటర్ల క్షేత్రస్థాయి ధ్రువీకరణ, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన, గత సాధారణ ఎన్నికల సమయంలో శాంతిభద్రత సమస్యలు వచ్చిన పోలింగ్ కేంద్రాలను, రాత్రి వరకు పోలింగ్ జరిగిన కేంద్రాలు గుర్తించాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన యాప్ పై అవగాహన కల్పించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లా స్థాయిలో అసెంబ్లీనియోజకవర్గాలు , పోలింగ్ కేంద్రాలు రూట్ మ్యాప్లతో కూడిన డిజిటల్ మ్యాపింగ్ సిద్ధం చేయాలని అన్నారు. ఈవీఎం, వివి ప్యాట్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరులను గుర్తించి వారికి తగిన శిక్షణ కార్యక్రమాలను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు నూతనంగా నమోదు చేసిన ఓటర్ల వివరాలు, ఓటరు జాబితాలో వచ్చిన మార్పులు, తొలగించిన ఓటర్లను క్షేత్రస్థాయిలో జరిపిన ధ్రువీకరణ ప్రక్రియపై నివేదిక తయారు చేసి సమర్పించాలని, దివ్యాంగులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పన కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలను వివరించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ ఉండాలని, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించాలని, ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించేలా యంత్రాంగాన్ని తయారు చేసుకోవాలని, వారికి అవసరమైన శిక్షణ అందించాలని ఆయన తెలిపారు. పోలీసు డైరెక్టర్ జనరల్ అంజనీ కుమార్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పకడ్బందీ బందోబస్తు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, పక్కా ప్రణాళికతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి, జిల్లా అడిషనల్ కలెక్టరేట్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఏసిపి నర్సిరెడ్డి, ఇన్చార్జి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ సురేష్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలి

**భువనగిరి, జూన్ 14 (మనం న్యూస్):** ఆర్.ఆర్.ఆర్ అలైన్మెంట్ మార్పుకోసం ఉద్యమిస్తూ ప్రభుత్వ అక్రమ కేసులకు14 రోజులు రిమాండ్ తర్వాత నిన్న బెయిల్ పై విడుదలైన గడ్డమీది మల్లేష్, పల్లెర్ల యాదగిరి, అవిశెట్టి నిఖిల్, మల్లెబోయిన బాలనర్సింహ లను బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పి.వి.శ్యామ్ సుందర్ రావు కలిసారు. త్రిబుల్ ఆర్ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని బారోసానిచ్చి నాయకులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ రైతుల రాజ్యాంగ తెలంగాణ రాష్ట్రాన్ని ఆవిర్భావం చేస్తామని చెప్పిన కేసీఆర్ నిన్న భువనగిరిలో రైతుల చేతులకు టెర్రరిస్టులకు వేసినట్లు బేడీలు వేసి తీసుకురావడం పోలీసులు ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తుందో అర్థమైందన్నారు. పోలీసు వ్యవస్థ పూర్తిగా ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించడం హేయమైనదని అన్నారు. రైతుల ప్రభుత్వమా లేక నలుగురు కుటుంభ సభ్యుల ప్రభుత్వమా తెలంగాణ రైతు సమాజం గమనిస్తుందని అన్నారు. రైతులు చేసిన తప్పేంటి వారు కోల్పోతున్న పంట పొలాల భూములు ఇవ్వమని కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తే అక్రమ కేసులు పెట్టి అవి కూడా నక్సలైట్లు, టెర్రరిస్టులపై వాడే సెక్షన్లు పెట్టి వారిని భయపెట్టడం సరికాదని అన్నారు.ఎవరి భూముల రేట్లు పెంచడానికి, ఎవరి కంపెనీల రేట్లు పెంచడానికి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చింద్రో సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై సమగ్రమైన దర్యాప్తు చేయాలని అన్నారు. కావాలని స్థానిక ఎమ్మెల్యే, మరియు వారికి తొత్తులుగా ఉన్న వాళ్ళ భూముల రేట్లు పెంచుకోవడానికి కుట్రపూరితంగా అలైన్మెంట్ మార్చింద్రని ప్రచారం జరుగుతోందని, స్థానిక ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. మీకు మీ కుటుంబ సభ్యుల పెరు మీద ఎన్ని వందల ఎకరాల భూములు ఉన్నాయో మీరు తేల్చి చెప్పాలని అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి సంభందం లేదని ఇది వరకే చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ నుండి భూమి సేకరించి ఇస్తే అక్కడే రోడ్డు నిర్మాణం కేంద్ర ప్రభుత్వం చేపుతుందని ఇది కాదని మీరు అన్నట్లైతే దేనికైనా సిద్ధమని ప్రమాణం చేయాలని జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఇది ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించిందని అన్నారు. విచిత్రం ఏంటంటే వీళ్ళు రైతులు కాదు, రియల్ ఎస్టేట్ వ్యాపారులని



పోలీసు అధికారితో చెప్పించడం దిక్కుమాలిన పని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, జిల్లా కార్యదర్శి కొండం ఉపేందర్ గౌడ్, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, భువనగిరి పట్టణ ఉపాధ్యక్షులు ఈదులకంటి మనసా కరుణాకర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు బద్దం బాల్ రెడ్డి, ఉడుత భాస్కర్, పట్టణ కార్యదర్శి బెజ్జంకి రామకృష్ణ రెడ్డి, జనాగం నర్సింహా చారి, నల్లమాస వెంకటేష్, మహమూద్, గౌడ్, మల్లిక, నగేష్ , భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# యువత రక్తదానం చేయడంలో ముందుండాలి

## పురపాలిక చైర్పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి

**మోత్కూర్, జూన్ 14(మనం న్యూస్) :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మోత్కూరు లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ, మోత్కూరు మండల శాఖ సంయుక్త నిర్వహణలో మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక పురపాలిక చైర్పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి, ఎంపీడీవో పి. మనోహర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా యువత రక్తదానం చేయడంలో ముందుండాలని, వారు చేసే రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షిస్తుందని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రధానంగా గుండెపోటుకు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్యం ఎంతో బాగా ఉంటుందని వివరించారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి ఆ రక్తదానం చేయవచ్చునని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి, తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం వల్ల ప్రాణాన్ని నిలిపిన వారవుతారని . నల్లగొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి తోడ్పాటుతో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో మోత్కూరు పొరపాలిక కౌన్సిలర్లు పురుగుల వెంకన్న ,బొడ్డుపల్లి కళ్యాణి చక్రవర్తి ,పుర కో ఆప్షన్ సభ్యుడు గనగాని నరసింహ, మోత్కూరు రెడ్ క్రాస్ సొసైటీ మండల శాఖ అధ్యక్షుడు ఓ. సత్యనాథ్, కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి, కోశాధికారి బుస్సా రవి, జిల్లా డైరెక్టర్లు ఎస్.ఎన్.చారి, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ,క్యాంపుల చైర్మన్ అనిల్ చేపూరి యూత్ జిల్లా అధ్యక్షుడు బేసు మచ్చగిరి మోత్కూరు డైరెక్టర్లు చాడ మంజుల, గనగాని నరసింహ, బాలెంల మధు, అశోక్, గుండు ప్రసాద్, ప్రతినిధులు డాక్టర్ మధు, దశరథ , శివ, చంద్రమౌళి,టి. ఉప్పలయ్య, యూత్ వింగ్ మండల అధ్యక్షులు లోడే మహేష్, ఏపీఓ కరుణాకర్, శివ నవీన్, పిల్లలమర్రి నవీన్, తదితరులు పాల్గొన్నారు

# కేసిఆర్ పేద ప్రజల పక్షపాతి

## ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**మునుగోడు, జూన్ 14 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల పక్షపాతి, ఏ పథకం పెట్టిన పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెడతారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడ మండల పరిధిలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నియోజకవర్గస్థాయి ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, వారికి వైద్యం అందుబాటులో ఉండాలని కోట్ల రూపాయలతో 30 పడకల సూపర్ ఆసుపత్రి నిర్మిస్తున్నామని మండల ప్రజలకు అందుబాటులో ఉండేలాగా దవాఖానను ఏర్పటు చెయ్యడం జరిగిందని అన్నారు. ఉచిత వైద్యంతో పాటు ఎటువంటి పరీక్షలైనా ఉచితంగా చేస్తారని, మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ను ప్రారంభించి గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసారు. కేసీఆర్ కిట్ బాలింత స్త్రీలకు అందచేస్తున్నామని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వార ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేసామని మరియు ఉచితంగా ఆపరేషన్ కూడా చేయించామని, అంతే



కాకుండా కరోనా లాంటి కష్టకాలంలో మీరు చేసిన సేవలను మరువలేమని అన్నారు.తదనంతరం ప్రభుత్వ హాస్పిటల్ డెలివరీ అయినా స్త్రీలకు ఓఇఖ కిట్స్ మరియు గర్భిణీ స్త్రీలకు న్యూట్రిసియాన్ కిట్లను అందచేశారు.అలాగే మండలానికి చెందిన 30 మంది లబ్దిదారులకు 9 లక్షల విలువగల సీఎం సహాయనిది చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మరి కూడా ఎంపీపీ మెందు మోహన్ రెడ్డి, జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీష్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, వైద్య అధికారులు రాజేష్, దీపక్, తరుణ్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీస్త్రీలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలి..

**–ఎమ్మెల్యే నోముల భగత్**



**నాగార్జునసాగర్ జూన్ 14 (మనం న్యూస్) :** ప్రజారోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గర్భిణుల్లో పోష్టికాహార లోపం, రక్తహీనత నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నది. ఇప్పటికే తొలి విడతలో పలు జిల్లాల్లో గర్భిణులకు అందజేసింది. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా గర్భిణులకు కిట్లను అందజేయనున్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో భుధవారం రెండో విడుత న్యూట్రిషన్ల కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ ఈ కిట్లో ఏడు రకాల వస్తువులుంటాయని అందులో కిలో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, మూడు ఐరన్ సిరప్ బాటిళ్లు, అరకిలో నెయ్యి, 200 గ్రాముల పల్లిపట్టి, ఒక కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్ కలిపి కిట్ రూపంలో అందించనున్నామని దీనిని రెండు, మూడు ఏజెన్సీ చెకప్ల సమయంలో ఈ న్యూట్రిషన్ కిట్స్ను అందజేస్తారని ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.8 లక్షల మంది గర్భిణులకు ప్రయోజనం కలుగనున్నదని ఈకిట్ల పంపిణీ కార్యక్రమం భారతదేశం మొత్తంలో కేవలం తెలంగాణలో మాత్రమే అందిస్తున్నామని అన్నారు. ఇందుకోసం బడ్జెట్లో సీఎం కేసీఆర్ రూ.250 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ తో పాటు స్థానిక కమల నెహ్రూ ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ భాను ప్రసాద్ నాయక్, డాక్టర్ చక్రవర్తి, వైస్ చైర్మన్ మందా రఘువీర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోదుకూరి రాంబాబు, ఏఎన్ఎం గంగాబాయి, గర్భిణీలు స్వరూప, రేణుక, కారుణ్యాలు ఉన్నారు

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కేతేపల్లి, జూన్ 14,(మనం న్యూస్):** కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో గుట్ట మీద నూతనంగా నిర్మించనున్న శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్ళుటకు రూ.1.50 కోట్ల రూపాయలతో ౹ాపె 65 జాతీయ రహదారి నుండి గుట్ట మీద వరకు వేయు సిసి రోడ్డు పనులకు శంకుస్థాన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్, సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్సి



**త్రిపురారం, జూన్ 14(మనం న్యూస్) :** యస్.యస్.ఆర్ ఫంక్షన్ హాల్ రామచంద్ర గూడెం(మిర్యాలగూడ)నందు నాగార్జున సాగర్ నియోజకవర్గం.త్రిపురారం మండలం,లోక్యా తండా వాస్తవ్య లు రమావత్ బాలు నాయక్, కుమారుడు అంజి రాథోడ్ – అనిత వివాహ మహోత్సవానికి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి.హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నకిలీ పత్తి విత్తనాల సరఫరా చేసే ముఠా అరెస్ట్

– 1 కోటి 80 లక్షల విలువ గల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం
–జిల్లా యస్.పి కె.అపూర్వ రావు



**నల్గొండ, జూన్ 14 ( మనం ప్రతినిధి) :** నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో.. జిల్లా యస్.పి గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వ్యవసాయశాఖ అధికారులతో కలిసి దాడులు నిర్వహించి అక్రమార్కులను పట్టుకుంటున్నారు. ఈ క్రమం లో ఈ రోజు ఉదయం 05.00 గంటలకు నార్కట్ పల్లి పోలీసు స్టేషన్ యస్.ఐ. డి.సైదా బాబు, యస్.ఐ విజయ్ కుమార్, యస్.ఐ. ఈ.రవి మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది వ్యవసాయశాఖ అధికారులు భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలు స్వాదినం చేసుకొని వాటిని సరఫరా చేసే ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. దీనికి సంబందించి నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినది.

స్వాధీన పరచుకున్న వస్తువుల వివరాలు :
1. 1 కోట్ల ఏనబై లక్షల విలువ చేసే (10 వేల కిలోల) 200 బస్తాల విడి విత్తనాలు ఒక్కొకటి (50 కిలోలు)
2. ఒక ఎర్టిగా వాహనం
3.. నాలుగు మొబైల్ ఫోన్లు.

నిందితుల వివరాలు:
1. గోరంట్ల నాగార్జున తండ్రి ప్రేమ్ చంద్, వయస్సు: 43 సంవత్సరాలు, కులం: కమ్మ, : బిజినెస్ పాగ్ అగ్రి., రోడ్ నెం.4, అల్వాల్ హిల్స్, సికింద్రాబాద్.
2. గడ్డం రవీంద్రబాబు తండ్రి శ్రీనివాస్, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: కమ్మ, గారెంపాడు, పెద్దకూరపాడు, పల్నాడు (జిల్లా), ఏపి రాష్ట్రం.
3. మెరిగే వేణు ఖి/ ై హుస్సేన్, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: ఖిఇ మాదిగ, ఛిఃఛి: కూలీ, ఖ/ ై జిల్లెల్ల గ్రామం, గోసపాడు మండలం, నంద్యాల జిల్లా. అ్క రాష్ట్రం.

పరారీ లో ఉన్న నిదింతుని వివరాలు₹ :
1. నరసింహ ఖ/0 మదనపల్లి ,అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్

నిందితులు పట్టుబడ్డ వివరాలు
ఈ రోజు ఉదయం 05.00 గంటలకి నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయని పక్కా సమాచారంతో నార్కట్ పల్లి యస్.ఐ, సిబ్బంది మరియు టాస్క్ ఫోర్స్, సిబ్బంది,నార్కట్ పల్లి ఫ్లై ఓవర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న ఎర్టిగా కార్ నం. అ్క 39 అ్క 6345 గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో రెండు బస్తాలలో విడి విత్తనాలు కలిగిన బస్తాలను పట్టుబడి చేసి వ్యవసాయ అదికారులను పిలిపించి చెక్ చేయగా అవి నకిలీ పత్తి విత్తనాలు అని తెలపగా వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగ వీరు చెప్పిన వివరాల ప్రకారం వీరు కర్ణాటక స్టేట్ లో కొంత మంది రైతుల దగ్గర నుండి పత్తి విత్తనాలు తక్కువ దరకు కొనుగోలు చేసి గుంటూరు జిల్లా దాచపల్లి దగ్గర స్టోరేజ్ చేసి అక్కడ నుండి మహారాస్త్ర లోని నాగపూర్ కి చెందిన రైతులకు ఏక్కువ దరకు అమ్ముటకు తరలిస్తుండగా వీరిని అదుపులోకి తీసుకొని రిమాండుకి తరలించనైనది.

ఇట్టి నకిలీ పట్టి విత్తనాలను నేరస్థులు ఆఎ 3 అని చెప్పగా ఇట్టి వాటిని పరీక్షల నిమిత్తం వ్యవసాయ అధికారుల ద్వారా ్రూఅ సీడ్ టెస్టింగ్ లాబ్ మలకపేట్ కి పంపించి నిర్దారణ చేయడం జరుగుతుంది. అలాగే ఇట్టి హెర్బి సైడ్ టలారెన్స్ పత్తివిత్తనాలను ఎఉఅఇ నిషేదించబడినవి. వీటిని వేసుకోవడం వల్ల వాతావరణ కాలుష్యం మానవాళికి ఇబ్బందికరమని నిర్ధారించడం వల్ల ఈ యొక్క విత్తనాలను వాడి మోసపోవద్దని మనవి.

₹నిందితులపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం.
జిల్లా యస్.పి₹

ఈ తరహా రైతులను మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, నకిలీ విత్తనాలు అమ్మిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరియు పి. డీ. ఆక్ట్ పెడతామని హెచ్చరించారు.

₹రైతులకు విజ్ఞప్తి₹ :
ఈ సందర్భంగా రైతులు నకిలీ విత్తనాల ముఠాల బారినపడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తక్కువ ధరలకే విత్తనాలు విక్రయించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. నల్లగొండ పోలీసు మరియు వ్యవసాయశాఖ బృందాలు వీటి గురించి.. అన్నదాతలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న ముఠాలపై నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ తరహా ముఠాల గురించి సమాచాం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరుతున్నాం .లైసెన్స్ దారులు అమ్మే విత్తనాల ప్యాకెట్ మీద పూర్తి వివరాలు ఉంటాయి. రైతులు విత్తనాలు కొనేటప్పుడు వీటిని గమనించాలి. ఇలాంటి వాటి పట్ల అన్నదాతలు జాగ్రత్తగా ఉండాలి.

ఈ యొక్క ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన నల్లగొండ డి.యస్.పి నరసింహ రెడ్డి గారి ఆద్వర్యంలో చిట్యాల సి.ఐ శివ రామ్ రెడ్డి,నార్కెట్ పల్లి యస్.ఐ సైదా బాబు,చిట్యాల యస్.ఐ రవి,యస్.ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ శివ శంకర్,గిరిబాబు,మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని జిల్లా యస్.పి గారు అబినందిచారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు




**నల్లగొండ, జూన్ 14( మనం న్యూస్ ) :** మైనర్లకు వాహనాలు ఇస్తే బండి యజమానులపై కేసులు నమోదు చేస్తామని నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం రాత్రి నల్లగొండ పట్టణంలోని రామగిరిలో జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్లు నడుపుతున్న 20 వాహనాలను పట్టుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం మూలంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయక ప్రజలు మరణిస్తున్నారన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలకు తల్లిదండ్రుల బాధ్యత వహించాలని అన్నారు. ప్రతి ఒక్కరు కచ్చితంగా లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలన్నారు. లైసెన్స్ లేకుండా, నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం 34 కేసులు నమోదు చేసి రూ. 20 వేల జరిమానా విధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు సంపత్, జూకూరు సైదులు, సిబ్బంది నరసింహ, ధార లింగస్వామి, వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క పాదయాత్ర లో పాల్గొన్న వేదాస్ వెంకయ్య



**నకిరేకల్, జూన్ 14,(మనం న్యూస్):** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కనగల్ మండలానికి చేరుకున్న సందర్భంగా వారిని కలిసి పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య గారు మరియు రాష్ట్ర నాయకుడు వేదాస్ శ్రీధర్.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజక వర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి,యూత్ కాంగ్రేస్ నాయకులు మేడబోయిన నాగరాజు,ఆనంద్,రవి,మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

....కొండల్(సాక్షి రిపోర్టర్ ) జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**చింతపల్లి జూన్ 14(మనం న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో మండలానికి చెందిన కొల్కులపల్లి కొండల్(సాక్షి రిపోర్టర్) జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే బుధవారం పాల్గొని కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం
## శాసన మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి

....దేవరకొండలో గర్భిణీలకు సీఎం కేసీఆర్ కిట్లు అందజేత



**చింతపల్లి జూన్ 14(మనం న్యూస్):** మహిళల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్నామని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని దేవరకొండలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్లో బుధవారం గర్భిణీలకు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌తో కలిసి కేసీఆర్ కిట్లను అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి ఎన్నో పథకాలుప్రవేశ పెడుతూ దేశ చరిత్రలో అగ్రగామిగా నిలిచారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహా, ఎంపీపీ జానుయాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వద్త్యే దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.

# పార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం

**తిరుమలగిరి, జూన్14(మనం న్యూస్):** తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలోని పాత బస్టాండ్ నుండి బండకొత్తపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పనులకు మట్టి పోసి పనులకు బుధవారం ప్రారంభించారు. ఈపనులకు తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సీడిపి నిధుల నుండిరూ. 5లక్షల రూపాయాలు మంజూరు చేశారు. ఈప్రాంతానికి వెళ్లే 500వందల ఎకరాల వ్యవసాయ భూమికి రైతులు ఇదే దారి నుండి వెళ్తారు. కొన్ని సంవత్సరాల నుండి దారి మరమ్మతులు లేక రైతులు వ్యవసాయ భూముల వద్దకు వర్షాకాలం వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. రూ. 5లక్షల రూపాయాలు మంజూరు చేసినందుకు గాను ఆప్రాంత రైతులు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీగ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సోమయ్య, ఎంపీటీసీ కొర్ణ ప్రవీణ్,ఈఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు దయాయాదవ్, హైస్కూల్ ఛైర్మన్ వంగూరు లింగయ్య, పొట్టి సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ కాకర్ల రమేష్, కందుకూరి కాంతయ్య, మల్లేష్, స్వామి, మహేష్, శ్రీను, యాదగిరి, అశోక్, యాకన్న, సోమనర్సయ్య, సుధాకర్, మధర్, యాకూబ్, సత్తయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేదల వద్దకే కార్పోరేట్‌స్థాయి వైద్యసేవలు

## – పల్లె–బస్తీ దవాఖాణాలు సద్వినియోగం చేసుకోవాలి – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,జూన్14,మనంన్యూస్:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్వర్ణవేధిక పంక్షన్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి ప్రగతి నివేధికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ముందు జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం నియోజకవర్గ పరిధిలో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విశిష్టసేవలందించిన డాక్టర్లను, వైద్యసిబ్బందిని శాలువ మెమోంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యసేవలు అందిస్తున్నామని ప్రతిపల్లెన పట్టణాల్లో పల్లె దవాఖాణా, బస్తీ దవాఖాణాలు ఏర్పాటు చేసి సత్వర వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలంటే భయపడ్డ ప్రజలు ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రజావైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని వైద్యరంగంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్యసిబ్బంది నియామకాలు, మెరుగైన వైద్యసేవలు, గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్స్, బాలింతలకు కేసీఆర్‌కిట్స్, ఆడపిల్ల పుడితే రూ. 13వేల నగదు సాయం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖప్రసవాలు, కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఉచిత వైద్యపరీక్షలు, కరోనాసమయంలో ఆసుపత్రుల్లో ప్రత్యేక ఆక్సిజన్, బ్లెడ్ కేంద్రాలు ఏర్పాటు, ఈఎస్ఐ, దయాలసిస్, ఆక్సిజన్ కేంద్రాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యసేవలందిస్తున్నామన్నారు. అంతేకాకుండా సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందిన వారికి నగదు సాయం వంటి ఎన్నో సంక్షేమ పథకాలందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో నడుస్తుందన్నారు. ప్రజలు పల్లె,బస్తీ దవాఖాణాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తున్న డాక్టర్లను, వైద్యసిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దశాబ్ది ఉత్సవాల ఇంఛార్జ్ డీపీవో యాదయ్య, ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డా. కరణ్, నియోజకవర్గ పరిదిలోని అన్ని మండలాల వైద్యాధికారులు, సిబ్బంది, ఆశవర్కర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

## – అమరవరం ప్రాథమిక పాఠశాల సామూహిక అక్షరాభ్యాసాలు

**హుజూర్‌నగర్,జూన్14,మనంన్యూస్:** మండల పరిధిలోని అమరవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, లింగగిరి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం కోటిరెడ్డి, పాఠశాల హెచ్ఎం. మామిడ్ల శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే అందిస్తున్నారని, బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, ఏకరూప దస్తులు, ఇంగ్లీష్‌మీడియం, రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, పురుషోత్తంరావు, సోమశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మాలిపురం సామూహిక అక్షరాభ్యాసం

**తిరుమలగిరి జూన్ 14 మనం న్యూస్:** పట్టణ పరిధిలోని మాలిపురం యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మారాయి మాట్లాడుతూ..... విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడానికి ఏకైక మార్గం చదువు మాత్రమేనని, ప్రతి రోజు క్రమం తప్పకుండా బడికి హజరై పంతుళ్లు చెప్పే పాఠాలను చక్కగా నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సర్కార్ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజన సౌకర్యం వంటివి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆన ంద భాస్కర్, చక్రు నాయక్, అంజయ, అజయ్‌కూమార్, భాస్కర్‌రావు, చంద్ర కళ, పద్మావతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## ఏ స్టార్ పిజ్జా సెంటర్‌ను ప్రారంభించిన డిసిఎంఎస్ చైర్మన్



**సూర్యాపేట టౌన్ జూన్ 14 మనం న్యూస్:**

జిల్లా కేంద్రంలోని శంకర్‌విలాస్ సెంటర్, ఎపిజివిబి బ్యాంక్ ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన ఏ స్టార్ పిజ్జా సెంటర్‌ను బుధవారం డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వ కొలువుల కొరకు మాత్రమే యువత ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని సూచించారు. ప్రజలకు రుచికరమైన, ఆరోగ్యవంతమైన ఆహార పదర్థాలను అందించి వారి మన్ననను చూరగొనాలని అన్నారు.

## శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహస్వామి వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు



**హుజూర్‌నగర్,జూన్14,మనంన్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహస్వామి వేణుగోపాలస్వామి దేవాలయంలో బుధవారం జేష్టమాసం బహుళ ఏకాదశి రేవతి నక్షత్ర యుక్తమున శ్రీ స్వామివారికి 8వ సహస్రనామ పల పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రధానార్చకులు ముడుంబై హరీష్‌కుమారచార్యులు దంపతులచే నిర్వహించబడిన ఈ ప్రత్యేక పూజల అనంతరం ఫలపుష్పాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై మనోహరచార్యులు, ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ గండు సైదులు, అవంతిపురం దఫండమ్ స్కూల్ ప్రిన్సిపల్ సీతారామారావు దంపతులు, గూడెపు నాగలింగం, ఆలయ సిబ్బంది గోవింద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్, రమేష్, ఉపేందర్, గోపాలకృష్ణ, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా సెల్ టవర్లు ఏర్పాటు

.....రోగాల భారిన పడుతున్న ప్రజలు
– పట్టించుకోని అధికారులు

చింతపల్లి జూన్ 14(మనం న్యూస్):చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లో ఇష్టారాజ్యంగా సెల్ టవర్లు ఏర్పాటు చేశారు. ప్రధానంగా జనవాసాల మధ్య ఏర్పాటు చేయడం ద్వారా రేడియేషన్‌కు గురై ప్రజలకు పలు శ్వాసకోస, గుండెపోటు, పక్షవాతం వంటి రోగాల భారిన పడుతున్నారు. అధికారుల అండ దండలతో గతంలో ఏర్పాటు చేశారు. ఈ విషయంపై పలు సార్లు ఆర్డీవో, తహసీల్దార్ సంబంధిత శాఖాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. సెల్ టవర్ ఏర్పాటు చేయాలంటే జనవాసాలకు దూరంగా 2 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ నియమ నిబంధన ఉంది. ఈ విషయంపై గతంలో గ్రామపంచాయతీ, అధికారులు అనుమతి ఇవ్వడం ద్వారా ఏర్పాటు చేశారు.శ్వాసకోస, గుండెపోటు బ్రెన్ క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే పెను ప్రమాదం ఉందని వైద్య నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు టవర్‌పై రేడియేషన్ రాకుండా ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# మహిళా శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ, జూన్ 14 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య,ఆరోగ్య దినోత్సవం'ను పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణి చేసిన మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు. అనంతరం షాబునగర్ నందు గల ఏ ఆర్ సి గార్డెన్స్ లో నిర్వహించిన వైద్య, ఆరోగ్య దినోత్సవం' నకు ముఖ్య అతిదులుగా హాజరై వైద్యశాఖలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు,గర్భిణి స్త్రీలు పోషకాహార లోపంతో బాధ పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కె.సి.ఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రారంభించి గర్భిణి స్త్రీలకు అందజేసారు,అలాగే ఉత్తమ వైద్య సిబ్బందికి,ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను అందజేసి, అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 45 మందికి మంజూరు అయిన 28 లక్షల విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేసారు.ఈ కార్యక్రమములో డి సి ఎమ్ ఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎం.పి.పిలు నూకల సరళ హనుమంతు రెడ్డి,ధీరావత్ నందిని రవితేజ,ధనవాత్ బాలాజీ నాయక్,పోకల శ్రీవిద్య రాజు,మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా విష్ణు,ఆర్.డి.ఓ చెన్నయ్య, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేసా రవి,జడ్పీటీసీలు అంగోతు లలిత హతిరాం నాయక్,కుర్రా సేవ్యా నాయక్,పాక్స్ చైర్మన్ వేలిశెట్టి రామకృష్ణ,వైద్య అధికారులు,మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్,ఎం పి డి ఓలు,మహిళా ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ శాఖ అధికారులు,మండల రైతు బంధు అధ్యక్షులు, వైస్ ఎం.పి.పిలు,కౌన్సిలర్లు, సర్పంచ్లు,ఎంపీటీసీ లు, మండల పార్టీ అధ్యక్షులు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాయినిగూడెం పీఏసీఎస్ సీఈవో, క్యాషియర్‌ను సస్పెండ్ చేసిన పాలకవర్గం

**గరిడేపల్లి,జూన్14,మనంన్యూస్:** మండల పరిధిలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో బుధవారం పీఏసీఎస్ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల పీఏసీఎస్ కార్యాలయం నుండి అపహరణకు గురైన నగదు విషయమై పోలీసుల విచారణలో బాధ్యులైన సొసైటి సీఈవో కాటేపుల లక్ష్మయ్య, క్యాషియర్ బాదే గోపాలకృష్ణలను సస్పెండ్ చేస్తున్నట్లు పాలకవర్గం తీర్మాణించింది. అంతేకాకుండా పీఏసీఎస్ నుండి దొంగలించబడ నగదును వారివద్ద నుండి కట్టించడం జరిగింది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున వారిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ముప్పారపు రామయ్య, సొసైటి డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫార్మసిస్టుగా ఎడ్ల రాములు..

**నాగార్జునసాగర్, జూన్ 14 (మనం న్యూస్):** ప్రజా ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రు ఏరియా ఆసుపత్రిలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న ఎడ్ల రాములు నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఫార్మసిస్టుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గత 15 సంవత్సరాలుగా ఫార్మసిస్టుగా విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని డాక్టర్ సంకీర్తన తెలిపారు.బుధవారం స్థానిక కమలా నెహ్రు ఏరియా ఆసుపత్రి తరపున నిర్వహించిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంకీర్తన, హెడ్ నర్స్ సుధారాణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఉత్తమ ఫార్మసిస్ట్ అవార్డు అందుకున్న రాములు ను ఆసుపత్రి డాక్టర్లు ,సిబ్బంది అభినందించారు.



## కార్మికుల సమస్యలపై సీఎం కేసీఆర్‌కు వినతి



**చింతపల్లి జూన్ 14(మనం న్యూస్):** జలాశయాల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవో 14, 60 నంబర్ వెంటనేఅమలు చేసి సమస్యలు పరిష్కారించాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు సీఎం కేసీఆర్‌కుబుధవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు రాంబాబు మాట్లాడుతూ....కార్మికులు ఎంతో కాలంగా శ్రమటోడ్చి పని చేస్తున్నారని కనీస వేతనం రూ. 20 వేల నుంచి 25 వేల వరకు పెంచాలని సీఎం కేసీఆర్ దృష్టికీ తీసుకెళ్లారు. ఆయన వెంట సంతోష్ కుమార్, జిట్ట జగన్, ఎండి.రషీద్, పాలకూర్ల శంకర్, మల్లోజు నవీన్, స్విచ్‌యార్డ్శ్రీనివాస్, సివిల్ మహేష్‌చారి, బొడ్డుపల్లి కరుణాకర్, బొడ్డు మధు, గోపాల్, వహీద్, కాశగోని ఇద్దయ్య, అక్కి శ్రీను, పి.నారాయణ, పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి కృషి: మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్ ప్రవీణ

.....నల్గొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో మట్లాడిన ప్రవీణ వెంకట్ రెడ్డి




**చింతపల్లి జూన్ 14(మనం న్యూస్):** మహిళల సంక్షేమానికి కృషి నిరంతరం చేస్తున్నామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఐదవ స్థాయి సంఘ సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.....గత ప్రభుత్వాలు కేవలం రాజకీయలబ్ధి కోసమే కాలయాపన చేసి చేతులు దుల్పుకోవడం జరిగిందన్నారు. 9 సంవత్సరాల సీఎం కేసీఆర్ పరిపాలనలో రాష్ట్రంలోని మహిళలకు భద్రత కల్పించి వారికి నేటి సమాజంలో రాజకీయ పరంగా పదవులు కల్పించి చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతున్నారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య




**జాజిరెడ్డిగూడెం, జూన్14(మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. బుధవారం అర్వపల్లిలోని పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో బి. బాలునాయక్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మారేపల్లి బ్యాటో బాపు విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్

**త్రిపురారం, జూన్ 14 (మనం న్యూస్):** త్రిపురారం మండలం, కాపువారి గూడెం గ్రామంలో శ్రీ మారేపల్లి బ్యాటో బాపు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బహునుతుల నరేందర్, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పామోజీ వెంకటాచారి, సర్పంచులు పానుగోతు అంజి మంగ్లా నాయక్, మంగ్త నాయక్, పాక్స్ డైరెక్టర్ వస్రం నాయక్, ఉపసర్పంచ్ చేపూరి మట్టయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు ల క్ ్ ప తి , నా య్ ు క్ ు ల ు రాజు,గణేష్,నాగ,సురేష్, రవి, హనుమంతు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గుడురు నారాయణ రెడ్డి నియామకం

## పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**బీబీనగర్: జూన్ 14, (మనం న్యూస్):** బీజేపీ రాష్ట నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన సందర్భంగా బుధవారం పార్టీ నియోజకవర్గ ముఖ్య నేతలు, మండల శాఖ, పలువురు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, నాయకులు గూడూరు శ్రీనివాస్, బస్వలింగం, గోపాల్ రెడ్డి, సత్తి రెడ్డి, అయిలయ్య, మహేష్, అమర్ గౌడ్, శ్రీనివాస్, సుధాకర్, సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

– పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ – ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**గరిడేపల్లి,జూన్14,మనంన్యూస్:** నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని మండలబీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగుగులోత్ కృష్ణానాయక్, సర్పంచ్ సీతారాంరెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్న అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో లబ్దిదారులకు మంజూరైన రూ. 1,95,000 లక్షల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలవుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకంత మహేశ్వర సురమంబ దేవతల విగ్రహ ప్రతిష్ఠ

**పెన్‌పహాడ్, జూన్14(మనం న్యూస్):** మండల పరిధిలోని తంగేళ్లగూడెం గ్రామంలో బుధవారం శ్రీకంఠ మహేశ్వర స్వామి సురమంబ వన ఎల్లమ్మతల్లి వన మైసమ్మ తల్లి దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏకాదశశి ఆశ్విని నక్షత్రం సింహ లగ్నం దేవత మూర్తులకు జలాభిషేకం చేసి దేవాలయానికి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఈసందర్బంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి తమ సొంత ఖర్చులతో వచ్చిన భక్తులకు అన్నదానానికి విరాళం అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ, ధర్మయ్య, ఉపసర్పంచ్ దేశగాని శ్రీనివాసు, ఆలయ కమిటీ సభ్యులు దేశగాని నర్సయ్య, అబ్బగాని బిక్షం, కుక్కడపు నరేష్, కనుకు



వీరస్వామి, పందుల వెంకన్న, శ్రీనివాస్,సైదులు, కోటేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన రవన్న



**నాంపల్లి, జూన్ 14( మనం న్యూస్ ):** నాంపల్లి మండల కేంద్రానికి చెందిన కస్తూరి కమలమ్మ ఇటీవలే మృతి చెందడంతో కొన్ని అనివార్యకారణాలతో అంత్యక్రియల్లో పాల్గొనలేకపోయిన నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి గారు ఈరోజు నాంపల్లి లోని వారి స్వగృహానికి వెళ్లి కమలమ్మ చిత్ర పటానికి నివాళులర్పించి , కుటుంబ సభ్యులైన శ్రీను,యాదయ్య,రాము లను పరామర్శించారు.విరితో పాటు నర్సింహులు గూడెం సర్పంచ్ బలుగురి విష్ణు, అలుగుబల్లి ప్రతాప్ రెడ్డి వున్నారు.

## సైదులు కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్



**ఆత్మకూరు(ఎం), జూన్ 14 (మనం న్యూస్) :** ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎన్ఎస్యుఐ నాయకులు రాచమల్ల సైదులు(23) ఇటీవల మరణించారు. వారి కుటుంబ పరిస్థితి నేపధ్యంలో ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన ఆర్థిక సహకారం 45,000 రూపాయల మొత్తాన్ని మరియు 50 కిలోల బియ్యం ను మృతుడు సైదులు కుటుంబానికి బుధవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంధువులు పాల్గొన్నారు.

## భట్టి ముగింపు సభలో మహిళలు అధిక సంఖ్యలో తరలిరండి

**- దోబ్బల సౌజన్య**

**నేలకొండపల్లి, జూన్ 14 (మనం న్యూస్) :**

నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నేలకొండపల్లి మండల మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి అద్యక్షతన నాలుగు మండలలా మహిళా అధ్యక్షురాలు కార్యవర్గ సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య పాల్గోని మాట్లాడుతూ.... యూత్ డిక్లరేషన్ 16 సంవత్సరాల నుంచి35 సంవత్సరాల వరకు రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ ఈ నెల 22 వరకు ఆన్లైన్ చేసుకోవాలని 23 వ తారీఖున ఆన్లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది.క్విజ్ పోటీలో గెలుపొందిన నియోజకవర్గంలో మహిళకు స్కూటీ బహుకరణ, ఇందులో యువతను అత్యధిక సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని యువతకు పనికొచ్చే అనేక రకమైనటువంటి ప్రశ్నాపత్రాలు అందులో ఉంటాయని అవి యువతకు ఉపయోగపడతాయని తెలియజేశార.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి యంపీటిసి దోసపాటీ కల్పన,జిల్లా మహిళా కార్యదర్శి ఏలూరి రజిని,బోయిన నాగరాణి, మామిడి సుభద్ర,8వ డివిజన్ అధ్యక్షురాలు పుష్ప, రూరల్ మండల మహిళా అధ్యక్షురాలు సంధ్య, కూసుమంచి మండలం మహిళా అధ్యక్షురాలు బానోతు సుజాత,కొత్తా కరుణ,యం.సుజాత తదితరులు పాల్గొన్నారు..